RNI No.: TELTEL/2023/90269

# తెలంగాణ షాన్

ప్రతి పదం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

TELANGANA SHAAN

Telugu Daily

విలేకరులు కావలెను

తెలంగాణ షాన్

తెలుగు దినపత్రిక

నందు రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇన్చార్జ్‌లు
మండలాల వారిగా విలేకరులు కావలెను

ఆసక్తి గల యువతీ యువకులు

సంప్రదించవలసిన మొబైల్
నెంబర్: 99637 08331

| Malkajgiri | Volume: 3 Issue: 46 | Friday, May 23, 2025 | Editor: RAMANCHARLA SRIKANTH | Pages: 4 | Rs. 4/- |
|---|---|---|---|---|---|
| మల్కాజిగిరి | సంపుటి : 3 సంచిక : 46 | శుక్రవారం, మే 23, 2025 | ఎడిటర్: రామన్‌చర్ల శ్రీకాంత్ | పేజీలు : 4 | వెల : రూ.4 /- |

## 23 నిమిషాల్లోనే ముక్కలు ముక్కలు చేశాం: ప్రధాని మోడీ



**హైదరాబాద్:** ఆపరేషన్ సిందూర్ పై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్ లోని ఉగ్రవాదులను అంతం చేశామని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందని.. త్రివిధ దళాలు చక్రవ్యూహాలతో శత్రువులను ఉ క్కిరిబిక్కిరి చేశాయని చెప్పారు. పహల్గామ్ ఘటనకు జవాబుగా 23 నిమిషాల్లోనే ఉగ్రవాదులను మట్టుబెట్టామని ఆయన తెలిపారు. భారత్‌లో రక్తపుటేర్లు పారించిన వాళ్లను ముక్కలు ముక్కలు చేశామని ప్రధాని మోడీ అన్నారు. కాగా, ఏప్రిల్ 22న జమ్ముకాశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రవాదులు.. పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 26మంది చంపిన సంగతి తెలిసిందే. దీంతో భారత్ ప్రతీకారంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రస్థావరాలపై మిస్సైల్స్ విరుచుకుపడింది. ఉగ్రవాదుల ప్రధాన స్థావరాలపై దాడులు చేయడంతో దాదాపు 100 మంది హతమయ్యారు. అంతేకాదు, భారత్ దాడుల్లో కీలక ఉగ్రవాదులు మృతి చెందారు.

## బుల్లెట్ దిగిందా? లేదా? చూడండి: బండి సంజయ్



**హైదరాబాద్:** గతంలో బిఆర్ఎస్ సహా కొంతమంది నాయకులు ప్రతిదానికి లేఖలు రాసి చేతులు దులుపుకున్నరని ఇప్పుడు ఇంత అభివృద్ధి జరుగుతుంటే ఇదంతా తమ వల్లే జరిగిందని వాళ్లు ప్రచారం చేసుకుంటున్నారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శలు గుప్పించారు. మాటలు కాదు%ౌ% బుల్లెట్ దిగిందా? లేదా? చూడాలి” అంటూ వ్యాఖ్యానించారు. ఈ రోజు దేశవ్యాప్తంగా ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ గా ప్రారంభించారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ పున: ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎవరి హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణే నిదర్శనమన్నారు. అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను సైతం అమ్రుత్ భారత్ పథకంలో చేర్చి ఆధునీకరిస్తామన్నారు. కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు 61 కి.మీల నూతన రైల్వే లేన్ నిర్మాణంపై సర్వే పూర్తి చేసి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు చేశామన్నారు.

ఈ నూతన లేన్ నిర్మాణానికి రూ.1480 కోట్ల వ్యయం అవుతుందని డిపిఆర్ లో పేర్కొన్నారని, దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు నడపాలని తనతోపాటు పొన్నం ప్రభాకర్ సైతం లేఖలు రాశారని, అయితే రద్దీ, సాంకేతిక కారణాల రీత్యా అది సాధ్యపడలేదన్నారు. వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

దేశవ్యాప్తంగా “అమృత్ భారత్” పథకం కింద ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ పున: ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులందరికీ నమస్కారం అని, దేశవ్యాప్తంగా 25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను “అమృత్ భారత్” పథకం కింద ఆధునీకరిస్తున్నామని, వీటిలో రూ.2 వేల కోట్ల వ్యయంతో ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ఈ రోజు ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

‘మీకు తెలుసు... గతంలో, ఇప్పుడు రైల్వే స్టేషన్ ఎట్లా ఉందో తెలుసు. బిఆర్ఎస్ పాలనలో లేఖలకే పరిమితమయ్యారే తప్ప చేసిందేమీ లేదు. లేఖలు రాసి దులుపుకోవడం కాదు... బుల్లెట్ దిగిందా? లేదా? చూడాలి. ఇయాళ రైల్వే స్టేషన్ లో సదుపాయాలను చూసి సెల్ఫీలు తీసుకునే పరిస్థితి వచ్చింది. ఏ దేశంలోనైనా రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితేనే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడతుంది. ఈ మూడు రంగాల అభివృద్ధి తరువాతే అమెరికా అగ్రరాజ్యమైంది. ఇది గమనించే రోడ్లు, రైల్వే, ఏవియేషన్ రంగాలపై మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారు. మోదీ పట్టుదల, అకుంఠిత దీక్షవల్లే ఇయాళ రైల్వే స్టేషన్ల రూపురేఖలన్నీ మారిపోతున్నాయి’ అని బండి పేర్కొన్నారు.

## ప్రతీ రోజు కరీంనగర్ నుంచి తిరుపతికి రైలు వేయాలి: పొన్నం

**కరీంనగర్:** తాను కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు రైల్వే శాఖ మంత్రిగా మమతా బెనర్జీ ఉన్నప్పుడు ఈ స్టేషన్ ను మార్పు చేయడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశంలో 103 స్టేషన్ లలో తెలంగాణ నుండి కరీంనగర్, వరంగల్, బేగంపేట రైల్వే స్టేషన్ లను పునరాభివృద్ధి చేసి ప్రారంభం చేసుకున్నందుకు అభినందనలు తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి చెందిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ను వర్చువల్ గా ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రయాణికుల సౌకర్యం కోసం అధునాతన సౌకర్యాలతో పునరాభివృద్ధి చేసుకొని ప్రారంభం చేసుకున్నామని, 1267, 1268 కరీంనగర్ నుంచి తిరుపతి, తిరుపతి నుంచి కరీంనగర్ వెళ్ళే రైలు వారానికి రెండు రోజులు నడుస్తుంది దానిని ప్రతిరోజూ లేదా వారానికి నాలుగు రోజులు నడిచేలా చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను పొన్నం కోరారు. తిరుపతి రైలుకు ప్రయాణికుల రద్దీ బాగుండడంతో నిత్యం వెళ్లేలా చేస్తే చాలా బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ లో పార్టిలైజర్ లోడింగ్, అన్ లోడింగ్ హమాలీ సమస్యలను తొలగించామన్నారు. కరీంనగర్ నుంచి ముంబయి, షిర్డీలకు రైలు ప్రారంభిస్తే అందరికీ ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్కా కొమురయ్య పాల్గొన్నారు. కరీంనగర్ నుండి తిరుపతి వెళ్ళే వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలును ప్రతిరోజు నడిచేలా మార్చాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ వినతిపత్రం సమర్పించారు.



## ఎనిమిదో రోజూ అదే భక్త జన ప్రవాహం



**కాళేశ్వరం:** సరస్వతి నదీ పుష్కర మహెూత్సవాల్లో భాగంగా గురువారం 8వ రోజు ఘనంగా కొనసాగుతోంది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున మన రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారు. పుణ్యస్నానాలు, ప్రత్యేక పూజలు, హారతులతో ఘాట్‌ల పరిసరాలు భక్తిశ్రద్ధలతో మార్మోగుతున్నాయి. భక్తులు అమ్మవారి దర్శనార్థం బారీ క్యూలైన్లలో నిలబడి భక్తిని చాటుకుంటున్నారు. పుష్కర స్నానానికి భద్రతా దళాలు, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది సహా వాలంటీర్లు సమర్థంగా సేవలందిస్తున్నారు. భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, అధికారులు అదనపు ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణ, నీటి సరఫరా, వైద్య సహాయ కేంద్రాలు, విస్తృతంగా అందుబాటులో తెచ్చారు. పుష్కరాల ముగింపుకు ఇంకా 4 రోజులు సమయం ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో యంత్రాంగం అన్ని ఏర్పాట్లు లో నిమగ్నమయ్యారు. భక్తులు పుష్కరాల్లో పాల్గొనాలని, సూచించిన మార్గదర్శకాలను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు.

## జూన్ 20వ తేదీలోగా కోర్టు ముందు హాజరుకండి : ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు ఆదేశం

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి. ప్రభాకర్‌రావుకు నాంపల్లిలోని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. జూన్ 20వ తేదీలోగా కోర్టు ముందు హాజరుకావాలని స్పష్టం చేసింది.

గడువులోగా ప్రభాకర్ రావు కోర్టు ముందు హాజరుకాని పక్షంలో ఆయనను ‘ప్రొక్లెయిమ్డ్ అఫెండర్’ (ప్రకటిత నేరస్థుడు)గా పరిగణిస్తామని కోర్టు హెచ్చరించింది. ఈ ఏడాది జనవరిలోనే ప్రభాకర్‌రావుతో పాటు మరో నిందితుడు ఎ. శ్రవణ్ కుమార్‌రావును ప్రొక్లెయిమ్డ్ అఫెండర్లుగా ప్రకటించే ప్రక్రియను ప్రారంభించేందుకు అనుమతించాలని కోరుతూ హైదరాబాద్ పోలీసులు నాంపల్లి కోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేశారు. వీరిద్దరూ విదేశాలకు పారిపోయారని, అధికారిక నోటీసులను పట్టించుకోకుండా అరెస్టు నుంచి తప్పించుకు తిరుగుతున్నారని పోలీసులు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శ్రవణ్ కుమార్‌రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

తనను అరెస్టు చేయరనే షరతుపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ముందు హాజరయ్యేందుకు శ్రవణ్‌కుమార్ అంగీకరించారు. ప్రభాకర్‌రావు విషయంలో మాత్రం ప్రొక్లమేషన్ ప్రక్రియను కొనసాగించేందుకు నాంపల్లి కోర్టు పోలీసులకు అనుమతినిచ్చింది. ఇందులో భాగంగానే, ప్రభాకర్‌రావు స్వచ్ఛందంగా హాజరయ్యేందుకు జూన్ 20ని తుది గడువుగా నిర్దేశించింది. ఒకవేళ ఆయన ఈ ఆదేశాలను పాటించడంలో విఫలమైతే, అభియోగాలు నమోదు చేసిన 90 రోజుల తర్వాత ఆయన గైర్హాజరీలోనే విచారణ జరిపే అవకాశం ఉందని కోర్టు తెలిపింది.



**శ్రవణ్ కుమార్ కస్టడీ పిటిషన్‌పై ఉత్కంఠ**

మరోవైపు, ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న శ్రవణ్ కుమార్‌రావుపై మరో మోసం కేసు కూడా నమోదైంది. ఐరన్ ఓర్ కొనుగోలు పేరిట అఖండ్ ఇన్‌ఫ్రాటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థను శ్రవణ్ కుమార్, ఆయన అనుచరులు రూ.6.58 కోట్లకు పైగా మోసం చేశారని ఆ సంస్థ డైరెక్టర్ ఆకర్ష్ కృష్ణ ఫిర్యాదు చేశారు. ఈ చీటింగ్ కేసుకు సంబంధించి శ్రవణ్ కుమార్‌ను ఏడు రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు తన ఉత్తర్వులను రిజర్వ్ చేసింది. ఈ కేసులో శ్రవణ్ కుమార్‌ను విచారించేందుకు కస్టడీ అవసరమని పోలీసులు కోరారు.

## విజయసాయి రెడ్డిపై జగన్ సంచలన వ్యాఖ్యలు



**అమరావతి:** వైసిపి మాజీ రాజ్యసభ ఎంపి విజయసాయి రెడ్డిపై ఆ పార్టీ అధినేత జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయసాయిరెడ్డి చంద్రబాబుకు లొంగిపోయారని దుయ్యబట్టారు. ఈ మేరకు జగన్ మీడియాతో మాట్లాడుతూ.. కూటమికి మేలు చేయడానికి విజయసాయి రెడ్డి తన రాజ్యసభ సీటు అమ్మేసుకున్నారని జగన్ ఆరోపించారు. అలాగే, కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

“రాష్ట్రంలో అవినీతి తారాస్థాయికి చేరింది. యాక్సిస్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ కంపెనీతో ఒప్పందం చేసుకున్నారు. రూ.11 వేల కోట్ల స్కాం ఇది. మా హాయంలో మేము సెకితో కుదుర్చుకున్న ఒప్పందం 2.49 రూపాయలు. ఇప్పుడు 2.11 రూపాయల అదనంగా పెట్టి ఒప్పందం చేసుకున్నారు. ఇలా 25 ఏళ్ళలో 11 వేల కోట్లు ప్రజాధనాన్ని ఆ కంపెనీ వాళ్లకు ఇస్తున్నారు. నాలుగు గంటల పీక్ అవర్స్ పేరు చెప్పి 24 గంటలకు అదే రేటుతో కొనుగోలు చేస్తున్నారు. అన్నీ విషయాలు ఆధారాలతోనే చెప్తున్నాం. రాష్ట్ర ఖజానాను ప్రైవేట్ వ్యక్తులకు తాకట్టు పెట్టిన చరిత్ర దేశంలోనే ఎక్కడా ఉండదు. అప్పుల కోసం ప్రైవేట్ వ్యక్తులకు అధికారాన్ని ఇవ్వకూడదు. ఇది రాజ్యాంగ ఉల్లంఘన. ఏపీఎండీసీని అంధకారం చేస్తున్నారు. శాశ్వతంగా అప్పులు ఊబిలో కూరుకు పోయేలా చేస్తున్నారు. మన మైన్స్ మీద ప్రైవేట్ వ్యక్తుల చేతిలో పెడుతున్నారు” అని జగన్ ఆరోపించారు.

# తెలంగాణ షాన్

## సంపాదకీయం

## ఉగ్రవాదానికి మంగళం పలకాలి

ప్రపంచంలో ఎప్పుడూ ఏదో ఒక చోట ఏవో అలజడులు చెలరేగుతూనే ఉన్నాయి. మానవ రుధిరం ఏరులై ప్రవహిస్తూనే ఉంది. మతం పేరుతోనో, ప్రాంతం పేరుతోనో మారణకాండ విశృంఖల విహారం చేస్తూనే ఉంది. ఒక వైపు ఉక్రెయిన్–రష్యా యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసింది. ఇజ్రాయెల్, హమాస్ దాడులు గాజాను రక్తం సిక్తం చేసాయి. పాక్ ప్రేరణతో భారత్‌లో సీమాంతర ఉగ్రవాదం ప్రబలింది. ఇటీవల పహల్గాంలో అమాయకులను ఉగ్రవాదులు అత్యంత దారుణంగా కాల్చిచంపడంతో భారత్– పాక్‌ల మధ్య తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. మనుషుల ప్రాణం తీసే మానసిక ఉన్మాదం పతాక స్థాయికి చేరింది. ఇతర దేశాలను నరమేథంతో దారికి తెచ్చుకోవాలనే పరాకాష్ఠకు చేరిన పైశాచిక అకృత్యాన్ని 'ఉగ్రవాదం' గా పేర్కొనవచ్చు. ఉగ్రవాదం ఆధునిక కాలంలో కొనసాగుతున్న అత్యంత క్రూరమైన ఆటవిక చర్య. ఉగ్రవాదం భారతదేశానికి ఒక విషమ సమస్యగా మారింది. స్వాతంత్ర్యానికి ముందు, తర్వాత కూడా భారతదేశం అనేక రూపాల్లో కొనసాగుతున్న ఉగ్రవాదం వలన నష్టపోతూనే ఉంది. దేశవిభజన సమయంలోనే అనేక విధాలుగా నష్టపోయాం. ఇప్పుడు కూడా ఉగ్రవాదం రూపంలో పరాయి మూకలు దేశాన్ని కబళించాలని చూస్తున్నాయి. ఇతరుల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను గుర్తించి గౌరవించిన దేశానికి నేటికీ కష్టాలు తప్పలేదు. బంగ్లా విమోచనకోసం పోరాడినా, లంకేయుల దేశసమగ్రత కోసం శ్రీలంకకు శాంతి సైన్యాన్ని పంపించి కాపాడినా భారత దేశానికి శత్రుబాధలు తప్పలేదు, చేదు ఫలితాలను చవిచూస్తున్నాం. పొరుగు దేశాల్లోని ఉగ్రవాదుల పంజాకు భారతదేశం మూల్యం చెల్లించుకోవడం ఇంకా కొనసాగుతూనే ఉన్నది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా అదొక అనాగరిక, అమానుష ప్రక్రియగానే భావించాలి. అమాయ ప్రజల రుధిరంతో తడిసిన కర్కశమూకల వికృత ఆగడాలకు అడ్డాగా మారిన ఉగ్రవాద సంస్థలకు ఊతమిచ్చే ఏ దేశమైనా తమ పాపకృత్యాలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. రాయబారాలతో, ఒప్పందాలతో రాజీపడని మనస్తత్వాలకు దండోపాయమే శరణ్యమన్న సూత్రం ఇటీవల భారత్ జరిపిన ఆపరేషన్ సందూర్ నిరూపించింది. ఉగ్రవాద శిబిరాల ధ్వంసం ఉరిమురిమి చూసే ఉగ్రదేశమైన పాకిస్తాన్‌కు ముచ్చెమటలు పట్టించింది. భారత శాంతి వచనాలను పొరుగు దేశం అసమర్థతగా భావించడం తెంపరితనం. అవసరార్థ స్నేహాలను చూసుకుని పాక్ రెచ్చిపోతే భారత్ నుంచి ప్రతిఘటన అంతకు వెయ్యి రెట్లుంటుందనే వాస్తవాన్ని దాయాది దేశం గమనించాలి. నాగరికత వెల్లివిరిసిన నేటి ప్రపంచంలో మనుషుల రక్తం తాగే ఉగ్రవాద మూకలు ఆటవిక మానవులకంటే వికృతంగా, క్రూరంగా ప్రవర్తించడం మానవత్వానికే మాయని మచ్చ. ప్రపంచమంతా ఉగ్రవాదాన్ని అసహ్యించుకుంటున్నా 'నవ్విపోదురు గాని నాకేటి సిగ్గు' అనే రీతిలో పాక్ బరితెగించింది. పాక్ ప్రభుత్వం, మిలిటరీ ఉగ్రవాదులకు అండగా నిలబడడం దౌర్భాగ్యం. ఉగ్రవాదుల పీడ వదిలించుకోలేని పాక్ ఆర్థికంగా పతనావస్థకు చేరింది. పాక్‌లో అంతర్గత సంక్షోభం విభజన దశకు చేరుకుంది. తన ఇంటిని చక్కదిద్దుకోలేని పాక్ భారత్‌ను నాశనం చేయాలను కోవడం దుర్మార్గమైన చర్య. వ్యక్తులను, వ్యవస్థలను నిర్వీర్యం చేసి, ఆర్థిక మూలాలను ధ్వంసం చేయడమే కాకుండా అమాయక ప్రజల ప్రాణాలను అలవోకగా బలితీసుకుంటూ, నిరంతరం అశాంతిని ప్రజ్వలింపచేస్తూ ఆయా దేశాలను ఆక్రమించుకోవడమో, తమ కనుసన్నల్లో మసలుకునేటట్టు చేయడమో కొన్ని దేశాలకు నిత్యకృత్యంలా మారింది. మానవత్వం నశించిన కరడుగట్టిన పైశాచిక వాదులను సమూహాలుగా ఏర్పాటు చేసి, ఇతర దేశాల్లో మారణహోమం సృష్టించడమే ధ్యేయంగా ఏర్పాటయిన విధ్వంసకారక సంస్థలే ఉగ్రవాద సంస్థలు. ఇతర దేశాల భూభాగాలను ఆక్రమించుకోవాలనే దురుద్దేశంతో అశాంతిని సృష్టించే సామ్రాజ్యవాద శక్తులు ఒకవైపు, అకారణ కలహాలతో నిరంతరం ప్రజల ప్రాణాలను బలితీసుకుంటూ, ఏదో సాధించాలన్న తపనతో మానవత్వాన్ని మంటగలిపి, ఆ మంటల్లో చలికాచుకునే పైశాచికత్వం మరోవైపు ప్రపంచంలో ప్రబలిపోతుండడం విచారకరం. మానవత్వపు ఛాయలు విచ్ఛిన్నకారుల మనస్సుల్లో మచ్చుకైనా కానరావు. కరడుగట్టిన రాక్షసత్వమే నైజంగా బతికే ఉగ్రవాదులను విప్లవకారులుగా, సంస్కర్తలుగా కీర్తించే దేశాలను, ఉగ్రమూకలకు వత్తాసు పలుకుతూ, వారు సాగించే ఘోర హింసాకాండకు ఆర్థికంగా, నైతికంగా సహకరించే దేశాల అనైతిక పోకడలను వర్ణింపతరం కాదు. మతమౌఢ్యవాదంతోనో, సామ్రాజ్యవాదంతోనో, స్వేచ్ఛ పేరుతోనో అమాయకుల కుత్తుకలను ఖండించే దుశ్చర్యలకు పాల్పడే కర్కశవాదం నుండి పుట్టిన ఉగ్రవాదాన్ని కూకటివ్రేళ్ళతో పెకలించాయి. చాలామంది ఉగ్రవాదులకు తాము సాగిస్తున్న మారణ కాండకు సంబంధించి సహేతుకమైన కారణం కనిపించదు. ఉగ్రవాదం కూడా కొంత మందికి ఉపాధినిచ్చే ముడిసరుకుగా మారడం అత్యంతహేయం, అమానవీయం. అశాంతిని సృష్టించడం వలన సాధించేదేమీ ఉండదన్న నగ్నసత్యం ఇప్పుటి వరకూ జరిగిన మొదటి, రెండవ ప్రపంచ యుద్ధ ఫలితాలు నిరూపించాయి.

## సహస్ర లింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**కాప్రా మే 22:** హనుమాన్ జయంతి సందర్భంగా ECIL కమలనగర్ ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయస్వామి ఆశిస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజల పైయి ఉండాలని ఆకాంక్షించారు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంజి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కాశెట్టి ప్రసాద్,సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి, సీత రామ్ రెడ్డి,పాకాల రాజు, అల్లూరయ్య, మల్లారెడ్డి, విట్టల్ నాయక్, దేవాలయ కమిటీ సభ్యులు భూపాల్ రెడ్డి, సుంకు శ్రీకాంత్ రెడ్డి, భవానీ, విష్ణు, శివ, పాల్గొన్నారు.

## స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలుకు దక్కిన గౌరవం



**కాప్రా మే 22:** ఈరోజు జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ లోని పలు కీలక అంశాలపై స్పోర్ట్స్, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్, [ఎస్, ఎన్, డి, పి] పనులపై ప్రత్యేక చర్చ జరపడం జరిగింది. చర్లపల్లి లోని హిందూ ముస్లిం క్రిస్టియన్ మార్డెన్ గ్రేవీ యాడ్ వర్క్స్ కోసము [5 కోట్ల 50 లక్షల] తో మరియు [3 కోట్ల75 లక్షల]తో స్ట్రాం వాటర్ డ్రైన్ వర్క్స్ కోసము డీమార్ట్ నుండి, పోచమ్మ టెంపుల్, సాయి నగర్, శ్రీ కృష్ణారెడ్డి నగర్, పద్మావతి కాలనీ కుషాయిగూడ, డి మార్ట్ లైన్, వి.ఎన్.రెడ్డి శివ సాయి నగర్, ఫేస్ 1 ఫేస్, 2 మరియు వివిధ కాలనీలకు వరకు. ప్రత్యేక చొరవతో స్టాండింగ్ కౌన్సిల్ మీటింగ్ హాల్ లో సాంక్షన్ చేయించిన చర్లపల్లి కార్పొరేటర్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలు శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్. చర్లపల్లి డివిజన్ కి [9 కోట్ల25 లక్షల] వర్క్స్ సాంక్షన్ చేసినందుకు మేయర్ కి కమిషనర్ కి జోనల్ కమిషనర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన కార్పొరేటర్.

## తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శుల ఎంపిక



**బోనకల్ మే 22 :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగినది. ముష్టికుంట్ల గ్రామ అధ్యక్ష కార్యదర్శులుగా దుగ్గీ భద్రయ్య, బొడ్డుపల్లి వీరబాబు, చోప్పకట్లపాలెం ఏసుపోగు నాగేశ్వరరావు మండేపూడి గోర్కి, బ్రాహ్మణపల్లి పాటిబండ్ల సుబ్బారావు,కొంగర జగన్ మోహన్ రావు, మోటమర్రి ఎస్కే ఖాసీం సాహెబ్, కన్నెపోగు రవీంద్రబాబు, నారాయణపురం కరివేద కనకారావు,ముప్పవరపు ధర్మరాజు, రాయన్నపేట తూము పురుషోత్తంరావు, తోటపల్లి నరేష్, బోనకల్లు బండి రామారావు అంతోటి శాంతి కృష్ణ, రాపల్లి సాదినేని సీతారామకృష్ణ ఏనుగు శంకరరావు, గోవిందాపురం ఎల్ మామిళ్ళ నరసింహారావు, జట్టెం కిరణ్, గార్లపాడ తాతా శ్రీనివాసరావు సాదినేని రామారావు, కలకోట చాలా శేషగిరిరావు అబ్బూరి రాజు వేణు, రావినూతల ఎస్ కే బాజీ షరీఫ్ బానోతు వెంకటేశ్వర్లు, ఆళ్లపాడు మరీదు బరకయ్య, తాళ్లూరి కోటేశ్వరరావు, సీతానగరం గుడారి వెంకయ్య చెంగల ముత్తయ్య, గోవిందాపురం ఏ కావూరి జనార్దన్ రావు, వడ్డెబోయిన సాయి, చిరునోముల గొల్లపల్లి నాగమల్లేశ్వరరావు రావూరి నరేష్ పెద్ద బీరవల్లి కంచేటి వెంకటేశ్వర్లు, పులగం హనుమంతరావు, తూటికుంట్ల సాదినేని కొండలరావు పాపినేని శ్రీనివాసరావు, జానకిపురం పంది దాసు,కోట గురవయ్య లక్ష్మీపురం మోడేపల్లి శ్రీనివాసరావు, కిలారు రమేష్, చిన్న బీరవల్లి సంద్ర ప్రసాదు, రాటకొండ నవీన్. ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## పాకిస్తాన్ తో శాంతి చర్చలు సొంత పౌరులను ఎంకౌంటర్ అనాగరికం

### - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్





**కుత్బుల్లాపూర్ మే 22 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజు గౌడ్** శాంతి చర్చలకు మేము సిద్ధం అని నాలుగు సార్లు ప్రభుత్వానికి చెప్పినప్పటికి, స్వంత భారత దేశ పౌర సమాజం మొత్తం శాంతి చర్చలు జరపాలని కోరుతుంటే వాటిని పెడచేవిన పెట్టి ఉగ్రవాదులను మన దేశంలోకి పంపించి భారతీయులను చంపినా వారితో శాంతి చర్చలు చెయ్యడం మోడీ కి పాక్ పై ప్రేమ భారతీయుల పై ద్వేషం కనిపిస్తుందని ఇప్పటికైనా బీజేపీ ఆర్ ఎస్ ఎస్ లో పనిచేస్తున్న వారు ఆలోచించాలని కేంద్ర ప్రభుత్వం వెంటనే మావోయిస్ట లో చర్చలు ప్రారంభించాలని,ఆపరేషన్ కాగార్ ను నిలిపివెయ్యాలని నేడు జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చెయ్యడం జరిగింది.
మోడీ, అమితాషా తన మిత్రులైనా ఆధాని,అంబానీలకు గుట్టలో ఉన్న ఖనిజాలను దారదత్తం చెయ్యడానికి మావోయిస్టు ల పేరుతో అక్కడి గిరిజనులను ఖాళీ చేయించడానికి,ఆపరేషన్ కాగార్ ను అమలు చేస్తున్నారని పర్యావరణం కాపాడబడాలంటే, ఆదివాసీలను రక్షించుకోవాలంటే కాగార్ ను నిలిపివేయ్యాల్సిందేనని అన్నారు.మావోయిస్టులను ఏరివేయ్యాకలరని కానీ వాటి సిద్ధాంతం అయ్యిన దోపిడీ లేని సమాజం అనే ఆశయం ను తుడిచివేయ్యాలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శులు హరినాథ్,జర్నలిస్ట్ వెంకట్,సిపిఐ నాయకులు దుర్గయ్య, సహదేవరెడ్డి,ప్రజానాట్యమండలి బాబు, సామెల్, రవి, ముసలయ్య, బాబు,ఆశయ్య,సైదులు కృష్ణ,జంబూ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించాల్సిందిగా జిల్లా కలెక్టర్ గౌతమ్ కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు

**కుత్బుల్లాపూర్ మే 22 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజు గౌడ్** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ కి కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించవలసిందిగా వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మేడ్చల్ మాజీ శాసన సభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా ఆర్టిఏ మెంబర్ తుంకుంట మున్సిపల్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## మనోజవం మారుతతుల్యవేగం

### - జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠం?
### - వాతాత్మజం వానరయూథముఖ్యం
### - శ్రీరామదూతం శరణం ప్రపద్యే?"

**కుత్బుల్లాపూర్ మే 22 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజు గౌడ్** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయాన్ని సందర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ భక్తి మండలి సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త మండలి అధ్యక్షులు, సభ్యులు మరియు ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు. హనుమాన్ భక్తి, ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కట్టుబడాలని నల్ల జై శంకర్ పిలుపునిచ్చారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**ఖమ్మం మే 22 :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఏదులాపురం మునిసిపాలిటీ అభివృద్ధి పై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారుఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను అధికారులు చిత్తశుద్ధితో పూర్తి చేయాలన్నారు ఇందిరమ్మ ఇండ్ల క్రింద మొదటి విడతగా ప్రతి మండలంలోని ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి జిల్లా వ్యాప్తంగా 875 ఇండ్లు మంజూరు చేయగా 475 ఇండ్లు గ్రౌండింగ్ అయినట్లు తెలిపారు. 420 కి పైగా ఇండ్లు బేస్మెంట్ లెవల్ పూర్తి చేయగా మొదటి విడత లక్ష రూపాయలు మంజూరు చేశామన్నారు ప్రస్తుతం ఇండ్లు కట్టుకొవడానికి సిద్ధంగా లేని వారి నుండి అంగీకారం తీసుకొని అర్హులైన మరొకరికి మంజూరుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్వాక్రా ద్వారా రుణాలు అవసరమయ్యే వారికి అందించాలని, డ్రాప్ అయ్యే వారిని రెండో విడతలో కేటాయించాలని అన్నారు. ప్రతి సోమవారం విడతల వారి డబ్బును మంజూరు చేసి లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు రెండో విడత క్రింద నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించగా, జిల్లాకు 17983 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లక్ష్యం కేటాయించామన్నారు. 12276 ఇండ్లకు సంబంధిత నియోజకవర్గాల నుండి మంజూరు కు ప్రతిపాదనలు రాగా ఇప్పటివరకు 7212 ఇండ్లు ఇంచార్జ్ మంత్రివర్యుల ఆమోదం పొంది, జాబితా అందిందన్నారు డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి, లబ్ధిదారుల జాబితా వచ్చే నెల మొదటి వారంలో పూర్తి చేయాలన్నారు అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు విధి విధానాలు ఖచ్చితంగా అమలు పర్చాలన్నారు కడు పేదవారు, ఇండ్ల స్థలం లేనివారిని ఎంపిక చేయాలన్నారు భూ భారతి–2025 క్రింద ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలోని నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేసి, మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించామన్నారు. రెండో విడతగా జిల్లాలోని బోనకల్ మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ సదస్సుల ద్వారా 3264 దరఖాస్తులు స్వీకరించగా, అందులో 1786 సాదా బైనామ దరఖాస్తులు ఉన్నట్లు తెలిపారు కోర్ట్ నుండి సాదా బైనామా విషయమై కేస్ వెకేట్ కాగానే, దరఖాస్తులు పరిష్కారం చేసేలా విచారణ లు, సర్వేలు పూర్తిచేసి, సిద్ధం చేయాలన్నారు ప్రభుత్వ భూమి, భూసేకర చేసిన భూమి విషయంలో జాగ్రత్తలు చేపట్టాలన్నారు అసైన్డ్ భూముల్లో ఉన్న పేదవారికి పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సిసిఎల్ఏ నుండి ఏలాంటి ఉత్తర్వులు కావాలన్న సమాచారం ఇవ్వాలన్నారు జిల్లాలోని ఎర్రుపాలెం మండలం మూలుగుమాడును రీ సర్వే కి పైలట్ గ్రామంగా ఎంపిక చేశామన్నారు పైలట్ గ్రామంలో రీ సర్వే పూర్తిచేస్తే, భవిష్యత్తులో రాష్ట్ర మంతటికి రీ సర్వే కి సమస్యలు విషయమై క్లారిటీ వస్తుందన్నారు. రీ సర్వే లో ప్రజల ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని, రీ సర్వే తో నక్ష తయారుతో మంచి జరుగుతుందా, సమస్యలు పరిష్కారం అవుతున్నాయా, ఎందరికి మంచి జరుగుతుంది వాస్తవ నివేదిక సమర్పించాలన్నారు. జూన్ 2 నుండి అన్ని మండలాల్లో సర్వేకి, మండలానికి 2 టీములు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో 465 మంది లైసెన్స్ సర్వేయర్లకు దరఖాస్తు చేశారని, రిటైర్, ప్రస్తుత సర్వేయర్లతో వీరందరికి శిక్షణ ఇవ్వాలన్నారు. శిక్షణ సోమవారం నుండి ప్రారంభించాలని, శిక్షణకు జిల్లాలో పక్కా ప్రణాళిక చేయాలన్నారు ఏదులాపురం మునిసిపాలిటీ ని ఆదర్శంగా తీర్చిదిద్దే%శీ%దుకు చేపట్టాల్సిన పనుల విషయమై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మునిసిపాలిటీలో 32 వార్డులు 60 వేల జనాభా ఉందన్నారు పారిశుద్ధ్యం, పెండింగ్ బిల్లులు, అనుమతులపై దృష్టి పెట్టాలన్నారు వ్యర్థాల నుండి ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు కావాల్సిన సిబ్బంది ఏర్పాటు చేస్తామన్నారు ప్రభుత్వ భూమిని గుర్తించి, రక్షణ చేయాలన్నారు. త్రాగునీటి, రోడ్లు, సదుపాయాల, హై టెన్షన్ వైర్ల తరలింపునకు చర్యలు తీసుకోవాలని అన్నారు. తీగల వంతెన నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన 28 మంది పేదవారికి ప్రత్యామ్నాయ స్థలం చూపాలన్నారు. తక్కువ మొత్తంలో అందంగా మునిసిపాలిటీ ని తీర్చిదిద్దేందుకు ప్రణాళిక చేయాలన్నారు సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల వేగవంతానికి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించామన్నారు. భూ భారతి క్రింద పైలట్ మండలాల భూ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ చేశామన్నారు ఎదులాపురం మునిసిపాలిటీ లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు మునిసిపాలిటీ అభివృద్ధి కి ప్రాధాన్యత ప్రకారం పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, రమాదేవి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గులాబీకి స్వామి భక్తి..ఆ ఐపీఎస్ లపై చర్చ

**వరంగల్ :** ఓరుగల్లు వేదికగా జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తోందన్న టాక్ హస్తం పార్టీనేతల్లో విన్పిస్తోంది. అంచనాలకు మించి వచ్చిన జనం ఒక వైపు, సభ నిర్వహణ తీరు ప్రజా వ్యతిరేకతకు అద్దంపట్టే కాషన్ అని ఇంటలిజెన్స్ వర్గాలు ఇచ్చిన నివేదిక మరో వైపు ప్రభుత్వాన్ని అంతర్మథనంలో పడేసిందట.హస్తినలోని టెన్ జన్ పథ్ లో దీనిపైనే హాట్ హాట్ గా చర్చ జరుగుతోందట. వేగులు వెంట వెంటనే తెలంగాణ ఇన్ ఫోని రాహుల్ గాంధీ చెవిలో వేస్తున్నారట. దీంతో పార్టీ హైకమాండ్ ఒక్కసారిగా అలర్ట్ అయి గ్రౌండ్ రియాల్టీని తెలుసుకునేందుకు ఇంచార్జ్ లను రంగంలోకి దించిందట. ఇంకేముంది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశంతో పార్టీతో పాటు అన్ని సోర్స్ లు యాక్టివ్ అయి పోస్టు మార్టంలో పడ్డాయట.ఇందులో ఆసక్తికరంగా ఓ పోలీస్ అధికారి ఓవర్ యాక్షన్ తెరపైకి రావడంతో సర్కార్ వెంటనే రియాక్ట్ అయి రంగంలోకి దిగింది. ఔత్సాహిక అధికారులకు సడెన్ సర్ ప్రైజ్ లను గిఫ్ట్ గా ఇస్తోంది. గులాబీ రజతోత్సవ సభ అనుమతి వ్యవహారంలో సదరు అధికారి మౌఖిక ఆదేశం, గ్రీన్ సిగ్నల్ వల్లనే బీఆర్ఎస్ దూకుడుగా వ్యవహరించిందని భావించిన కాంగ్రెస్ అగ్గిమీద గుగ్గిలమవుతోంది. అందుకు ప్రస్తుతం పోలీస్ శాఖలో జరుగుతున్న పరిణామాలే అద్దం పడుతున్నాయన్న టాక్ విన్పిస్తోంది.సభా ప్రాంగణంలో జరిగిన పూడ్చివేతలు, భారీ ఎత్తున మొరం తవ్వకాలపై అధికార పార్టీ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యక్ష పోరాటానికే దిగారు. సహజ సిద్ధమైన పెద్దవాగు, దేవాదుల కాల్వల పూడ్చివేత, పొలాల్లో జరిగిన హద్దురాళ్ల తొలగింపుపై తీవ్రంగా స్పందించిన అధికార పార్టీ..హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య సహా ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్, విద్యుత్, మైన్స్ అండ్ జియాలజీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసింది. 1500 ఎకరాల పంట పొలాల్లో నిర్వహించే సభ నిర్వహణ విషయంలో ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్, విద్యుత్, మైన్స్ అండ్ జియాలజీ శాఖల ప్రమేయం లేకుండానే ఓ అధికారి ఓవర్ యాక్షన్ మూలంగా జరగాల్సిన తతంగం అంతా జరిగిపోయిందని ప్రభుత్వం ఓ నిర్ధారణకు వచ్చిందట.గులాబీ సభపట్ల అత్యుత్సాహం ప్రదర్శించిన ఆ అధికారి అలా ఎందుకు చేశారన్న దానిపై ప్రభుత్వం కూపీ లాగిందట. అయిత




తన చిరకాల వాంఛ నెరవేర్చిన మాజీల పట్ల స్వామి భక్తి చాటుకున్నారనే విషయం ప్రభుత్వానికి చాలా ఆలస్యంగా బోధ పడిందట. అందుకే బిఆర్ఎస్ మాజీలకు పరోక్ష సహాకారం అందించారని ఇంటలిజెన్స్ నివేదిక బయటపెట్టింది. దీంతో స్వామిభక్తి చాటుకున్న సదరు అధికారికి సడెన్ సర్ ప్రైజ్ ఇచ్చిందనే చర్చ జరుగుతోంది.సదరు సార్వడు ట్రాక్ రికార్డు చూసిన ప్రభుత్వం సరైన సీట్లో కూర్చోబెట్టి సెటిల్ చేయాలనుకుందట. అందుకే ఏ శాఖ పేరు చెబితే హైదరాబాద్ లో రాజకీయ పక్షాలు ఒంటికాలిపై లేస్తున్నాయో అదేశాఖ కుర్చీలో సైలెంట్ గా కూర్చో బెట్టారట. ఆ అధికారికి అది తగిన పోస్టింగే అంటూ అటు పోలీస్ శాఖలోనూ, ఇటు ప్రజా ప్రతినిధుల్లోనూ చర్చ జరుగుతోంది.ఈ వ్యవహారంలో డబుల్ గేమ్ ఆడిన అధికారులందరికి ట్రాన్స్ ఫర్స్ గిఫ్ట్ ను సర్కార్ సైలెంట్ గా చేరవేస్తుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. సార్ చేసిన స్వామి భక్తి అన్ని శాఖల బాస్ ల సీట్ల కిందకు నీళ్లు తెస్తోందట. దీంతో ఆయా అధికారుల కాళ్ల కింద భూమి కదులుతోందనే ప్రచారం జరుగుతోంది. అలా ఒక్కో ట్రాన్స్ ఫర్ చాలా సైలెంట్ గా జరిగిపోతోందట. ఏ క్షణంలో ఎవరికి సర్కార్ నుంచి రిటన్ గిఫ్ట్ వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందట.మొత్తానికి ఒకే ఒక్కడు చేసిన స్వామిభక్తి పని?డిపార్ట్ మెంట్ మొత్తాన్ని షేక్ చేస్తోందట. మరోసారి ఎవరైనా ఇలాంటి పనులు చేస్తే దాని రిజల్ట్ ఇలా ఉంటుందనే రేంజ్ లో సర్కార్ చాలా వ్యూహాత్మకంగా పావులు కదిపిందన్న చర్చ రాజకీయవర్గాల్లో జరుగుతోంది.

# ప్రకృతి ఆహ్లాదం.. పుష్కర స్నానం...

**జయశంకర్ భూపాలపల్లి :** చారిత్రాత్మక నేపథ్యాన్ని, ప్రకృతి ఆహ్లాదాన్ని, ఆధ్యాత్మికత శోభను సంతరించుకున్న త్రిలింగ క్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఏడో రోజుకు చేరుకున్నాయి.త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించే భక్తులు తమ శక్తి కొద్ది దానాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. గోదావరి, ప్రాణహిత నదుల సంగమించిన కాళేశ్వరంలో ప్రవహిస్తున్న అంతర్వాహిని సరస్వతి నది బ్రహ్మపత్ని పేరిట వెలియడం విశేషం. త్రిలింగ క్షేత్రంలో లింగాకారంలో యముడు, శివుడు ఒకే పానవట్టంపై సాక్షాత్కరించడమే కాకుండా, ఈ ఆలయంలో అత్యంత ప్రాశస్త్యం ఉన్న చరిత లిఖించి ఉంది. భక్తులకు మోక్షాన్ని ఇచ్చే శివుడు, పాపాత్ములకు పనిష్మెంట్ ఇచ్చే యముడు ఒకే చోట వెలిసిన చరిత్ర కాళేశ్వరం సొంతమనే చెప్పాలి. మరో వైపున ఉత్తరాదిన దేవదారుకారుణ్యం విస్తరించిన కశ్మీర్ లో బాల సరస్వతిగా ఉద్భవించిన అమ్మవారు దండకారణ్యంలోనే మరో రెండు రూపాలలో సాక్షాత్కరించడం తెలంగాణాకే తలమానికంగా నిలుస్తోంది. నిర్మల్ జిల్లా బాసరలో జ్ఞాన సరస్వతిగా భక్తులకు దర్శనం ఇస్తుండగా కాళేశ్వరంలో మహా (పౌఢ) సరస్వతిగా ఆశీస్సులను అందిస్తోంది. హిమాలయాల్లో పుట్టిన సరస్వతి నది అంతర్ధానం అవుతూ అక్కడక్కడ తన ఉనికిని బయటపెడుతూనే ఉంది. శతాబ్దాల క్రితమే భౌగోళికంగా వచ్చిన మార్పుల వల్ల అంతర్ధానం అయిన సరస్వతి నది రెండు నదులు సంగమించే కాళేశ్వరంలో అంతర్వాహినిగా ప్రవహిస్తోందని పురాణ ఇతిహాసాలు చెప్తున్నాయి. దేశంలో అత్యంత అరుదైన సరస్వతి నదికి దక్షిణాది రాష్ట్రాల్లోనే ఒకే ఒక చోట పుష్కరాలు జరుగుతున్నాయి. అది జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం కావడం విశేషం. అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి నది కూడా మహా సరస్వతిగా అవతరించిన కాళేశ్వరంలోనే ఉండడం ఇక్కడ మరో ప్రత్యేకత. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న కాళేశ్వరం తెలంగాణ, మహారాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతాల్లో ఉన్నది. కీకారణ్యాలు కూడా విస్తరించడం వల్ల కాళేశ్వరం చరిత్ర సరస్వతి నది పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుండడంతో బాహ్య ప్రపంచానికి తెలిసేలా చేసింది.

**అక్కడ అలా ఇక్కడ ఇలా...**

త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు పుష్కర స్నానాలతో తన్మయత్వం చెందుతున్నారు. చిన్నా, పెద్దలంతా త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు చేస్తూ సంభ్రమాశ్చార్యాల్లో మునిగిపోతున్నారు. శివ నామస్మరణతో పాటు సరస్వతి నదిని పూజిస్తు పుష్కర స్నానాలు చేస్తుంటే... త్రిలింగ క్షేత్రమైన కాళేశ్వరం హర హర మహదేవ అంటూ భక్తులు నినదిస్తున్నారు. మరో వైపున ఈ భోళా శంకరుని కోసం శంఖం ఉదుతూ భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్నారు.

**ఏడో రోజున..?**

పుష్కర నదిలో పుణ్య స్నానం ఆచరించిన తరువాత దాన ధర్మాలు చేయడం కూడా ముఖ్యమని పూర్వీకులు చెప్పేవారు. ఇందులో భాగంగా



నేటికీ కూడా పుష్కర నదీ తీరంలో దానాలు చేసే సాంప్రాదాయం కొనసాగుతోంది. ఏడో రోజున గృహదానం, పీటల దానం, శయ్య దానం చేయడం వల్ల శుభం కలుగుతోందని చరిత్ర చెబుతోంది. అయితే ఇక్కడ ప్రధానంగా గమనించాల్సిన విషయం ఏంటంటే... ఆథ్మాత్మిక భావనతో పుణ్య స్నానాలు చేయడం వల్లే ఫలితం దక్కదు... దాన గుణాన్ని కూడా అలవర్చుకోవాలన్నదే నాటి తరం అభిమతం. అయితే ఇప్పుడిదో సెంటిమెంట్ గా మారిపోయి పెద్దలు ఆచరించారని, మేమూ ఆచరిస్తున్నామని దానాలు చేస్తున్నారు. వాస్తవంగా పుణ్య స్నానం ఆచరించి పునీతులు కావడం కాదు మానవత్వాన్ని ప్రదర్శించడంతోనే పరిపూర్ణత దక్కుతుందన్నదే ఈ ఆచారంలో దాగి ఉన్న నిగూఢత.గోదావరి నది ప్రవహించే ఎగువ ప్రాంతానికి త్రివేణి సంగమంగా ఉన్న కాళేశ్వరం ప్రాంతానికి చాలా వైవిధ్యమైన పరిస్థితులు ఉంటాయి. ఎగువ ప్రాంతంలో మానేరు లాంటి చిన్న చిన్న నదులు మాత్రమే గోదావరి నదిలో కలుస్తుండడం వల్ల నీరు అంతగా గోదావరి నదిలో కనిపించదు. కానీ కాళేశ్వరం వద్దకు చేరుకున్న తరువాత ప్రాణహిత నది నుండి భారీగా జలాలు గోదావరి నదిలో వచ్చి కలుస్తూనే ఉంటాయి. దీంతో కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో నీటి కొరత అనేది ఉండదన్నది వాస్తవం. అయితే ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులు సంగమించడం వల్ల, దిగువ ప్రాంతానికి వస్తున్న గోదావరి నదిలో వరద ఉధృతి తీవ్రంగా ఉండడం వల్ల కాళేశ్వరం ప్రాంతంలో నది తీరం అంతా వెడల్పుగా విస్తరించింది. ఇక్కడ గోదావరి దాదాపు 2 నుండి 3 కిలో మీటర్ల మేర ప్రవహిస్తోంది. నది ప్రవహానికి ఇరువైపులా కిలోమీటర్ల మేర ఇసుక కనిపిస్తుండడంతో నీటి ప్రవాహం చిన్న పాయలా కనిపిస్తూ ఉంటుంది. కానీ ఎగువ గోదావరితో పాటు దిగువ గోదావరి ప్రాంతంలో కన్న ఎక్కువ నీటి లభ్యత కాళేశ్వరం త్రివేణి సంగమంలోనే ఎక్కువ ఉంటుంది. నీటి ప్రవాహంఎ చేయడం వల్ల రుగ్మతలు సోకే అవకాశం కూడా ఉండదు.

# కేటీఆర్ కు మంత్రి కోమటిరెడ్డి కౌంటర్
# చేసేదే చెప్తాం.. లేనిపోనిది చెప్పం మంత్రి..



**నల్గొండ:** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొననీ కేటీఆర్ కు రాజకీయం అంటే తెలవదు. తండ్రి చాటున కొడుకుగా వచ్చి కాంగ్రెస్ ఇచ్చిన హామీల గురించి మాట్లాడుతుండు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుంది. పేదోడి ఇంట్లో సన్న బియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, ఐదు లక్షలతో పేదోడికి ఇల్లు కట్టిస్తున్నామని అన్నారు. కేసీఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసిండు. పదేళ్ల నాటి నుండి ఎక్కడ పేదోడికి ఇల్లు కట్టలే. కట్టినా ఏ ఒక్కరికి ఇవ్వలే. తక్కువ సమయంలోనే ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిస్తున్నాం.. మీరు 10 ఏళ్ల నుండి ఏం చేశారు. విద్యుత్ రంగంలో కూడా అప్పు చేసిన మీరు.. మేము గ్రామీణ ప్రాంతాల్లో సౌర విద్యుత్ ద్వారా మోటార్లకు ఎలక్ట్రిసిటీ విద్యుత్ అందజేస్తున్నాం. అభివృద్ధిలో ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఎమ్మెల్సీలు కలిసికట్టుగా ముందుకు వెళ్తున్నాం. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 6000 కోట్లు ఆర్టీసీకి కట్టాం. ఇచ్చిన మాట ప్రకారం పేదోడికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. రెండు లక్షల కోట్లు ఖర్చుపెట్టి పనికిరాని కాలేశ్వరం కట్టారు.. మూడు సంవత్సరాలు కట్టారు.. కట్టిన సంవత్సరానికి కూలిపోయింది. పదేళ్లు పట్టించుకోని ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పిదంతోనే ఎస్ఎల్బీసీ లో ప్రమాదం జరిగింది. ఎస్ ఎల్ బి సి ప్రమాదంలో మంత్రులు ముఖ్యమంత్రి 65 రోజులుగా సహాయక చర్యలు చేపట్టాం. అనుకూల వాతావరణ పరిస్థితులు సహకరించకపోవడంతో జరిగిన ప్రమాదంపై కూడా రాజకీయం చేయడం సరికాదు. మీ చెల్లి మీ నాన్న మీ బావ మీరందరూ కలిసి ముందుగా మీ పార్టీని చూసుకోండి. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గ్రామ స్వరాజ్యం కోసం ఎలా పాటుపడ్డారో ప్రస్తుతం మేము అలాగే ముందుకు వెళ్తున్నాం. గ్రామీణ నిరుద్యోగ యువకులకు రాజు యువ వికాసం కింద ఆదుకుంటున్నాం. తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్ 2న ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం. 119 ఇంటిగ్రేటెడ్ స్కూలు కట్టబోతున్నామని అన్నారు.

# 2025-26 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవాలి : ఉప ముఖ్యమంత్రి భట్టి



**హైదరాబాద్ :** హైదరాబాదులో గురువారం జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి (రాఒఃఅ) సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. 2025–26 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. బ్యాంకింగ్ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటేనే ఆ సమాజం, ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కాబట్టి బ్యాంకింగ్ రంగం బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి పథకం ద్వారా ఆర్థిక సహకారాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం తీసుకొచ్చాం. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకానికి 6,250 కోట్ల రూపాయలు సబ్సిడీ రూపేనా ఇస్తున్నది. చదువుకొని ప్రజ్ఞ పాటవాలు మేధస్సు కలిగిన యువతను ఖాళీగా వదిలేస్తే సమాజానికి మంచిది కాదు. అందుకని వారిని ఉత్పత్తి రంగంలోకి తీసుకువచ్చి రాష్ట్ర జిడిపి పెరిగే విధంగా ఈ పథకం రూపకల్పన చేశాం .జూన్ రెండున ఐదు లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం సాంక్షన్ లెటర్లు పంపిణీ చేస్తున్నాం. నిర్దేశించుకున్న ఈ లక్ష్యాన్ని అనుకున్న సమయంలోగా చేరుకోవడానికి బ్యాంకర్లు తగిన తోడ్పాటు అందించాలి. అన్ని బ్యాంకుల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షణ చేయడానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేకంగా నోడల్ అధికారి నియామకం చేసి రాజీవ్ యువ వికాస పథకాన్ని ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నది. ఇందులో ఉద్యానవన పంటలకు పెద్దపీట వేస్తున్నది. ఆయిల్ ఫామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాం . 21 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీకి సంబంధించిన డబ్బులను బ్యాంకుల్లో జమ చేశాం. రైతు భరోసా ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నాం. రైతు బీమా ప్రీమియం డబ్బులు ప్రభుత్వమే చెల్లిస్తున్నది. అడవిలో అనాదిగా ఇబ్బందులు పడుతున్న అడవి బిడ్డల జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రజా ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాస పథకం తీసుకొచ్చింది. 12600 కోట్ల రూపాయలతో అటవీ ప్రాంతంలో ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు పొంది ఉన్న ఆరు లక్షల 70 వేల ఎకరాలను సౌర విద్యుత్తు ద్వారా సాగులోకి తీసుకువచ్చే నూతన పథకాన్ని ప్రారంభించాం.మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తున్నది ఈ ఏడాది మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు 20,000 కోట్ల పైగా ఇచ్చాం. రానున్న ఐదు సంవత్సరాల్లో లక్ష కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదివడ్డీ లేని రుణాలు ఇవ్వడంతో పాటు మహిళలు వ్యాపారం చేసుకోవడానికి కావలసిన అనేక మార్గాలను కూడా ప్రభుత్వమే చూపిస్తున్నది ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టిసి సంస్థలో అద్దెకు నడిపించడం, మహిళలతో సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేయించడం లాంటి కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం న్యూ ఎనర్జీ పాలసీ తీసుకువచ్చి 2030 సంవత్సర నాటికి రాష్ట్రంలో 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళిక ప్రకారం గా ముందుకు వెళ్తున్నాం . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మానవ వనరులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ముందుకు వెళుతున్నదని అన్నారు.విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా ప్రోత్సహిస్తూ విద్యావంతులైన మానవ వనరులను పెద్ద ఎత్తున ఈ సమాజానికి అందించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నాం పరిశ్రమల్లో పనిచేయడానికి కావలసిన ట్రైనింగ్ ఇందులో ఇప్పిస్తాం. ప్రభుత్వం మూసి పునర్జీవం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళుతున్నది. ఔటర్ రింగ్ రోడ్ రీజినల్ రింగ్ రోడ్ మధ్యన అనేక రకాలైన క్లస్టర్ తో పారిశ్రామికీకరణ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరుపై సానుకూలంగా స్పందించిన మంత్రులు

### -రాష్ట్ర రెవెన్యూ, ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రులకు టియుడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో వినతి పత్రాలు

**పెద్దపల్లి :** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని వినతి పత్రాలు అందించగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి నట్లు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ తదితరులు తెలిపారు. జిల్లాలోని ఎలిగేడు మండలం ముప్పిరితోటలో జరిగిన రెవెన్యూ సదస్సుకు హాజరైన మంత్రులకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు. జిల్లాలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తున్న విధంగా 250 గజాల ప్రభుత్వ స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే జర్నలిస్టుల కోసం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకానికి బదులు రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించాలని, వివిధ కారణాల వల్ల మృతి చెందే జర్నలిస్టులకు రైతు బీమా వలే రూ.10 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించాలనీ కోరారు. అక్రిడిటేషన్ కార్డు గల జర్నలిస్టులందరికి ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణించేందుకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే విధంగా చొరవ చూపాలని, జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో 50 నుంచి 75% వరకు రాయితీ కల్పించాలని, జిల్లా కేంద్రంతో పాటు మంథని, సుల్తానాబాద్, ఆయా మండల కేంద్రాల్లో ప్రెస్ భవన్ ల కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయించి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారని తెలిపారు.ఇళ్ల స్థలాలపై కలెక్టర్ కు ఫోన్ చేసిన మంత్రి శ్రీధర్ బాబు.. జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు గాను తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు గాను ఎక్కడెక్కడ ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో గుర్తించాలని శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు ఫోన్ చేసి ఆదేశించారు. స్థలాలు గుర్తించగానే అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని, ఈ విషయమై పెద్దపల్లి, రామగుండం శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ కలిసి మాట్లాడుకుని తమ సమస్యను పరిష్కరిస్తామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్రసంపత్ కుమార్ గౌడ్, రాష్ట్ర మఫిషియల్ కమిటీ సభ్యులు సామల హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమూర్తి యాదవ్, భూకల సారయ్య, సీనియర్ జర్నలిస్టులు గుడ్ల శ్రీనివాస్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ముత్యాల క్రిష్ణ మూర్తి, మల్లేష్ యాదవ్, కల్వల శంకర్, తిరుపతి గౌడ్, లక్ష్మీపతి, అశోక్, సతీష్ రెడ్డి, రంజిత్, నాగపురి తిరుపతి, జె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారుల పరీక్షను పగడ్బందీగా నిర్వహించేందుకుఏర్పాట్లు

### -గ్రామ పాలన అధికారుల పరీక్షను పగడ్బందీగా నిర్వహించేందుకు
### -ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మానుచౌదరి అధికారులను ఆదేశించారు

**సిద్దిపేట :** గురువారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ గ్రామ పాలన అధికారుల పరీక్ష నిర్వహణ కమిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ ఆదివారం నాడు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రామ పాలన అధికారుల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మొత్తం 142 మంది అభ్యర్థుల పరీక్ష రాయనున్నారని ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర వసతుల కల్పనతో పాటు పరీక్ష రోజు విద్యుత్ కు అంతరాయం కలవకుండా చూడాలని, సమయానికి అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా బస్సులను నడపాలని, వైద్య శిబిరం ఏర్పాటు చేసి అత్యవసర మందులను మరియు ఓఆర్ఎస్ ద్రావణంను అందుబాటులో ఉంచాలని, గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్ష నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్ష రాసే అభ్యర్థులను ఉదయం 9:30 నుండి 10 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు కాబట్టి ముందస్తు గా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని అభ్యర్థులకు సూచించారు.

